పెండ్లి చేసుకుంటానని జూనియర్ ఆర్టిస్ట్‌పై లైంగికదాడి

కో డైరెక్టర్‌మీద కేసు నమోదు

బంజారాహిల్స్, డిసెంబర్ 9: పెండ్లి చేసుకుంటానని నమ్మించి జూనియర్ ఆర్టిస్ట్‌పై పలుమార్లు లైంగికదాడికి పాల్పడడంతో పాటు వేరే యువతిని పెండ్లి చేసుకున్న వ్యక్తిపై జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదయింది. పోలీసుల వివరాల ప్రకారం.. యూసుఫ్‌గూడలో నివాసం ఉంటున్న కర్నాటక రాష్ట్రానికి చెందిన మహిళ(30) సినిమాల్లో జూనియర్ ఆర్టిస్ట్‌గా పనిచేస్తుంది. ఆమెకు 2016లో పెండ్లి కాగా బాబు(8) ఉన్నాడు. కాగా.. భర్తతో విభేదాలు రావడంతో కొడుకును తీసుకుని నగరానికి రాగా.. రెండేళ్ల క్రితం షేక్ గౌస్ మోహియుద్దీన్ పరిచయం అయ్యాడు. సినిమాల్లో కో డైరెక్టర్‌గా పనిచేస్తున్న గౌస్‌తో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. పెండ్లి చేసుకుని కొత్త జీవితం ఇస్తానని, కొడుకును కూడా చూసుకుంటానని నమ్మించిన గౌస్.. ఆమెకు తాళి కట్టి.. పలుమార్లు లైంగికదాడికి పాల్పడ్డాడు. దీంతో గర్భం దాల్చగా అబార్షన్ చేయించాడు. పెండ్లికి కొంత సమయం కావాలని, తన తల్లిని ఒప్పించి పెండ్లి చేసుకుంటానని నమ్మించాడు. కాగా ఇటీవల మరో యువతిని పెండ్లి చేసుకున్న గౌస్ వ్యవహారం బాధితురాలికి తెలిసింది. దీంతో సోమవారం ఆమె జూబ్లీ హిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు నిందితుడిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పురపాలక సిబ్బందికి అభినందనలు

సిటీబ్యూరో, డిసెంబర్ 9(నమస్తే తెలంగాణ) : ప్రజా పాలన ముగింపు విజయోత్సవాలు సోమవారంతో విజయవంతంగా ముగిశాయని, ప్రభుత్వ ఆదేశాలతో జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, సీడీఎంఏ, మెట్రో, వాటర్ బోర్డు అధికారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ తెలిపారు. విద్యుత్ లైట్లు, తాగునీరు, బారికేడ్లు, పార్కింగ్ స్థలాల గుర్తింపు వరకు అన్ని పనులు సక్రమంగా పూర్తి అయినట్లుగా పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన జీహెచ్ఎంసీ, కమిషనర్ ఇలంబర్తి, సీడీఎంఏ శ్రీదేవి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్, వాటర్‌బోర్డు ఎండీ అశోక్, మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, జోనల్ కమిషనర్లు అనురాగ్ జయంతి, అధికారులు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

కోఠి మహిళా వర్సిటీలో కుక్క దాడి

సుల్తాన్‌బజార్,డిసెంబర్ 9: కోఠిలోని చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. ఈ మేరకు సోమవారం వర్సిటీలో ఓ కుక్క ఇద్దరు డిగ్రీ విద్యార్థినులపై దాడి చేసి గాయపర్చింది. గాయపడినవారిని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై విద్యార్థి సంఘా లు మండిపడ్డాయి. కుక్కలు స్వైర విహా రం చేస్తున్నా వర్సిటీ పాలక వర్గం, అధికారులు పట్టించుకోకపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

విద్యుత్ షాక్‌కు గురై కార్మికుడికి గాయాలు

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 9 : మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యు త్ షాక్ కుగురైన కార్మికుడికి గాయాలయ్యా యి. ఈ ఘటన శంషాబాద్‌లో చోటు చేసుకున్నది. ఈ సంద ర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. విద్యుత్‌శాఖలో పని చేస్తున్న మహ్మద్‌గౌస్‌పాషా అనే కార్మికుడు ఆదివారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్వాల్‌గూడలో ఫీడర్ మరమ్మతులు చేస్తుండగా విద్యుత్‌షాక్‌కు గురయ్యాడు. వెంటనే తోటి కార్మికులు అతడిని స్థానిక ప్రైవేటు దవాఖానకు, అక్కడి నుంచి నగరంలోని కేర్ దవాఖానకు తరలించారు. అయితే.. బాధితుడికి న్యాయం చేయాలని తోటి కార్మికులు శంషాబాద్ విద్యుత్‌సబ్‌స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. స్పందించిన విద్యుత్‌శాఖ ఏఈ షేక్‌బాషా మాట్లాడుతూ.. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి.. కార్మికుడికి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని అన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE

★SLNS Jewellary Work: అన్ని బ్యాంకులు మరియు Pvt. Finance కంపెనీలలోని మీ Gold విడిపించి, ప్రస్తుత మార్కెట్ ధరకు కొనబడును. Ph: 6309617426. NT-339397

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-326601

CHITS & DEPOSITS

★కపిల్ చిట్స్ (Since 45 years)లో 5 లక్షలు, 10, 25, 50 లక్షలు & 1 Crore చిట్స్ కలవు. 10 Months & 20 Months కమిట్‌మెంట్. ఫోన్: 8464919899. NT-326882

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 8074327715. NT-326901

మహాదేవ టూర్స్

★మహాదేవ టూర్స్: కాశీయాత్ర-17/02, 02/03, ముక్తినాథ్-14/03, చార్‌ధామ్-04/05. సంప్రదించండి @ 9676637578. NT-326611

PLOT FOR SALE

★కేవలం 2 లక్షలు 121 గజాల ప్లాట్. డౌన్ పేమెంట్ 51 వేలు, EMI 6 వేలు 25 నెలలు. మహోగని మరియు అంజీరా మొక్కలతో @ నారాయణఖేడ్. 9182841420. NT-326810

TRAINING

★ఫొటోషాప్ ఉపయోగించి ఆల్బం డిజైన్ చేయడం నేర్చుకోండి. మీ ఇంటివద్దనే ఉంటూ నెలకు 50 వేల నుండి లక్ష వరకు సంపాదించే వెడ్డింగ్ ఆల్బం డిజైనింగ్‌ను ఉపాధిగా చేసుకోండి. Ph: +91 7382075928. NT-339338

WANTED

jobs Apply Now!

★హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో పని చేయుటకు "BLUE DART" కొరియర్ సంస్థకు ''డెలివరీ బాయ్స్'' కావలెను. Own వెహికల్ + Driving Licence must. Contact: 7287866961. NT-339206

★డ్రైవర్స్ హెవీ లైసెన్స్ 3 నుండి 5 సం।। అనుభవం: మల్లాపూర్, నాచారం ఏరియాలో పని చేయుటకు Cont: 8019535482 / 9963721414. NT-338973

WANTED

★అజీజ్ నగర్ సమీపాన ప్రముఖ ఇంటర్నేషనల్ స్కూల్‌కి సెక్యూరిటీ గార్డులు కావలెను. Q: 10th, Age: 18-45, జీతం: 14K + ఫుడ్ + వసతి. స్టేషన్ నుండి లేదా గ్రామ సర్పంచ్ నుండి క్లియరెన్స్ లెటర్ Must. M.J.Murthy, 9849079995, 7386173670. NT-339207

★ప్రముఖ పోచంపల్లి బట్టల షాపులో వర్క్ చేయుటకు అనుభవంగల సేల్స్ గర్ల్స్ కావలెను. టెంపుల్ ఆల్వాల్ ఏరియా. ఫోన్: 9059032818, 8790796437. NT-326907

★త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499. NT-338976-All

CHANGE OF NAME

★I, SHAIK MUNWAR, S/o. Mohammed Gulam Hussain, R/o. H.No. 3-13-47, Rajiv Gandhi Nagar, L.B. Nagar, Chintalakunta, Saroornagar, Rangareddy District, Telangana-500 074. Changed My Name as "MOHAMMED MUNWAR HUSSAIN". NT-333096

★I, SHAIK NASREEN, W/o. Mohammed Munwar Hussain, R/o. H.No. 3-13-47, Rajiv Gandhi Nagar, L.B. Nagar, Chintalakunta, Saroornagar, Rangareddy District, Telangana-500 074. Changed My Name as "NASREEN". NT-333097

★I, SNEHA AVINASH CHAUHAN, R/o. F.No. 412, Siri Pride, Block-D, Gandhi Heights, Vivekananda Nagar, Kukatpally, Hyd., M.M. Dist., TS- 500 072. Changed My Name as "SNEHA SINGH THAKUR, W/o. Avinash Chauhan". NT-327110

★I, ALLREDDY KRISHNA REDDY, Address: H.No. 9-91/1/9, Ashok Nagar, Boduppal, Medchal-Malkajgiri, Telangana-500 092. My Son ALLREDDY SAINATH REDDY in SSC Memo My Name and My Wife Name mentioned wrongly. Changed My Name from ALEREDDY KRISHNA REDDY to ALLREDDY KRISHNA REDDY and My Wife Name from ALEREDDY KAVITHA REDDY to ALLREDDY KAVITHA REDDY. NT-338977

LOST

★I, KUNNUMPURATHU BHASKARAN SUSHAMA, D/o. Kunnumpurathu Bhaskaran, Plot No. 188/P, MN Reddy Nagar, Quthbullapur, Suchitra, Secunderabad-500 067. Lost My Passport bearing No: F9407055 at Bowenpally on 13-10-2022. If anyone found it, kindly Contact: 9000891777. NT-1551

★I, A LALITHA, W/o. A Venudhar Reddy, Aged About 62, R/o. H.No. 3-6-285/P18, SBH Colony, Venuture-I, L.B.Nagar, Saroornagar Mandal, Rangareddy District-500 074, Telangana State. I have Lost Original Gift Settlement Deed Document No: 4654/2008, Reg. Date: 03 Oct, 2008 @ SRO Saroornagar, Propety Details: H.No. 3-6-285 (Old No. 3-6-40/2/B), on Plot No. 18 (East Part), In Survey No. 49/5, Extent: 166 Sq.Yards or 138.79 Sq.Mtrs., out pf Total 316 Sq.Yards, situate at SBH Colony, in Bahadurguda Village, Saroor Nagar Mandal, Rangareddy District has been Lost by me on 01-11-2024, while cleaning our house. If found, please Contact me: 8121205263. NT-333095

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- ప్రతి అదనపు లైనుకు రూ.75/- Cell: 9848077857

చర్లపల్లి : 9182777805 | L.B.నగర్, మన్సూరాబాద్ : 9182777209 | అబ్దుల్లాపూర్‌మెట్ : 9182777126
మల్కాజ్‌గిరి, E.C.I.L : 9182777125 | ఉప్పల్, తార్నాక : 9182777806 | B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

చేసిన పనికి డబ్బులు అడిగినందుకు
సబ్ కాంట్రాక్టర్‌పై దాడి

అనుచరులతో కలిసి ఆర్కేపురం కార్పొరేటర్ భర్త దౌర్జన్యం

బాధితుల ధర్నా.. ధీరజ్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

బాధితుడిని పరామర్శించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

ఎల్బీనగర్, డిసెంబర్ 9 : చేసిన పనికి డబ్బులు ఇవ్వాలని కోరిన సబ్ కాంట్రాక్టర్‌పై ఆర్కేపురం కార్పొరేటర్ భర్త ధీరజ్‌రెడ్డి దాడికి పాల్పడ్డాడు. ఈ సంఘటన చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం.. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లో ఆర్కేపురం కార్పొరేటర్ భర్త ధీరజ్‌రెడ్డి వద్ద పెద్దపల్లికి చెందిన దాసరి హనుమయ్య సబ్ కాంట్రాక్ట్ పనులు చేశాడు. అయితే బిల్లుల చెల్లింపు విషయంలో ఇరువురి మధ్య వివాదం నెలకొంది. ఈ క్రమంలో శనివారం రాత్రి డబ్బుల విషయం మాట్లాడేందుకు స్నేహితులు భాస్కర్, దాసరి కిషన్, కడెం, ఆముదాల నర్సయ్య, వల్లపు మంగితో కలిసి హనుమయ్య ఆర్కేపురంలోని ధీరజ్‌రెడ్డి కార్యాలయానికి వెళ్లాడు. తనకు కాంటాక్ట్ చేసిన పనులకు సంబంధించి రూ.34లక్షలు రావాలని కోరగా.. లేదు రూ. 16 లక్షలు మాత్రమే ఇవ్వాల్సి ఉందని ధీరజ్‌రెడ్డి వాదించాడు. ఈ విషయంలో ఇరువురి మధ్య వివాదం నెలకొనడంతో ధీరజ్‌రెడ్డి.. తన అనుచరులతో కలిసి హనుమయ్యపై దాడికి పాల్పడటంతో పాటు హనుమయ్య వెంట వచ్చిన భాస్కర్ అనే వ్యక్తిని కులం పేరుతో దూషించాడు. బాధితుడి కుమార్తె దాసరి ఉష ఆధ్వర్యంలో పలువురు పోలీస్‌స్టేషన్ ముందు ధర్నా నిర్వహించి..వెంటనే ధీరజ్‌రెడ్డిని అరెస్ట్ చేయాలని కోరారు. అనంతరం బాధితులు చైతన్యపురి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ధీరజ్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి.. అదుపులోకి తీసుకుని ఏసీపీ కార్యాలయానికి తరలించారు. అలాగే.. బీజేపీ నాయకులు కూడా హనుమయ్య, అతని అనుచరులు తమపై దాడిచేయడంతోపాటు ప్రవీణ్ అనే వ్యక్తిని కులంపేరుతో దూషించారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు ఇరువురిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హనుమయ్యను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

కాగా.. దాసరి హనుమయ్యపై దాడి విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్.. ఎల్బీనగర్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అతడిని పరామర్శించారు.

ఆపరేషన్ ధూల్‌పేట్..

మంగళ్‌హాట్, ధూల్‌పేట, పరిసర ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు

పట్టుబడిన కిలో గంజాయి

సిటీబ్యూరో, డిసెంబరు 9 (నమస్తే తెలంగాణ): గంజాయి నిర్మూలనే లక్ష్యంగా ఆబ్కారీ అధికారులు 'ఆపరేషన్ ధూల్‌పేట్' పేరుతో సోమవారం పెద్ద ఎత్తున లా అండ్ ఆర్డర్ పోలీసులతో కలిసి మంగళ్ హాట్, ధూల్‌పేటతోపాటు వాటి పరిసర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. ఆబ్కారీ జాయింట్ కమిషనర్ ఖురేషి, సౌత్‌వెస్ట్ జోన్ డీసీపీ చంద్రమోహన్‌లు స్వయంగా తనిఖీల్లో పాల్గొని గంజాయి విక్రయాల్లో పేరుమోసిన నేరస్తులు, పాత నేరస్తుల నివాసాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో కిలో గంజాయి పట్టుబడింది. కాగా.. గంజాయి డాన్ అంగూర్‌బాయి ఇంటిని తనిఖీ చేసిన అధికారులు ఆమెకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆబ్కారీ జేసీ ఖురేషీ, సౌత్‌వెస్ట్‌జోన్ డీసీపీ చంద్రమోహన్‌లు మాట్లాడుతూ.. గంజాయి విక్రయాలు మానకపోతే ఇక నుంచి నిందితులకు సంబంధించిన ఆస్తులను జప్తు చేస్తామని, దానికి సంబంధించిన ప్రణాళిక సిద్ధం చేశామని హెచ్చరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గంజాయిని పూర్తిగా నిర్మూలించే వరకు దాడులు కొనసాగిస్తామని, నిందితులు ఎంతటివారైనా వదిలే ప్రసక్తే లేదని, ప్రవర్తన మార్చుకోకపోతే ఇక నుంచి పీడీ చట్టం ప్రయోగిస్తామని హెచ్చరించారు. ఈ ఆపరేషన్‌లో ఉన్నతాధికారులతోపాటు అదనపు ఎస్సీ భాస్కర్, ఏసీ అనిల్‌కుమార్ రెడ్డి, గోషామహల్ ఏసీపీ వెంకట్‌రెడ్డి, ధూల్‌పేట ఎక్సైజ్ ఇన్‌చార్జి ఈఎస్ అంజిరెడ్డి, డీఎస్సీలు తుల శ్రీనివాసరావు, తిరుపతి యాదవ్, మంగల్‌హాట్ సీఐ మహేశ్, ధూల్‌పేట ఎక్సైజ్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ మధుబాబు, తదితరులు పాల్గొన్నారు.

ధూల్‌పేటలో తనిఖీ నిర్వహించి వివరాలు తెలుసుకుంటున్న ఆబ్కారీ అధికారులు

విదేశాల్లో ఉద్యోగాల పేరుతో వల..!

చైనీయుల కాల్‌సెంటర్స్‌కు భారత యువత..

గతంలో ముఠా అరెస్ట్.. ఇప్పుడు కీలక నిందితుడు..

నగరంలో పట్టుకుని తీసుకువెళ్లిన ఢిల్లీ పోలీస్

సిటీబ్యూరో, డిసెంబర్ 9 (నమస్తే తెలంగాణ): అంతర్జాతీయ సైబర్‌నేరగాళ్లతో చేతులు కలిపి ఉద్యోగాల పేరుతో విదేశాల్లో ఉన్న కాల్‌సెంటర్లకు భారతీయులను పంపిస్తున్న ఘరానా నేరగాడిని హైదరాబాద్‌లో ఢిల్లీ స్పెషల్‌సెల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఢిల్లీకి చెందిన హైదర్ అలీ ఇంటర్నేషనల్ కన్సల్టెన్సీ సర్వీస్ పేరుతో ఢిల్లీలో కార్యాలయాన్ని నిర్వహించేవాడు. మొదట ఉద్యోగాలు, స్టడీ, విజిట్ వీసాల ప్రాసెసింగ్ చేస్తూ సోషల్‌మీడియా ద్వారా చైనీయులతో పరిచయం ఏర్పరుచుకున్నాడు. మనోజ్, సాహెల్, అశిష్, పవన్‌యాదవ్‌లతో కలిసి అతను ఒక ముఠాను ఏర్పాటు చేశాడు. చైనీయులు చెప్పినట్లుగానే తన కన్సల్టెన్సీ ద్వారా విదేశాల్లో ఉద్యోగాలిప్పిస్తామంటూ యువతను ఆకర్షించడం మొదలు పెట్టాడు. చైనీయుల ఆధ్వర్యంలో ధాయ్‌లాండ్, లావోస్, కంబోడియా, తదితర దేశాల్లో నిర్వహించే కాల్ సెంటర్లలో వీరికి ఉద్యోగాలు కల్పిస్తున్నాడు. కాల్‌సెంటర్ నిర్వాహకులు ఉద్యోగాల పేరుతో అక్కడకు వెళ్లినవారికి ఆశ్రయం కల్పిస్తూ వారి పాస్‌పోర్టులు తీసుకొని నిర్బంధంతో పనిచేయిస్తున్నారు. ఈ కాల్‌సెంటర్ల నుంచి ఇండియన్స్‌నే కాకుండా అమెరికా, యూరప్ దేశాలకు చెందినవారిని కూడా టార్గెట్ చేస్తున్నారు. చైనీయులకు, కన్సల్టెన్సీ నిర్వాహకుల మధ్య క్రిప్టో కరెన్సీలోనే ఆర్థిక లావాదేవీలు జరుగుతున్నాయి. ఈ కన్సల్టెన్సీ ద్వారా లావోస్ వెళ్లిన ఒక యువకుడు తప్పించుకొని వచ్చి ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ నెట్‌వర్క్ వెలుగులోకి వచ్చింది. పోలీసులు హైదర్ మినహా మిగతా వారందరినీ అరెస్ట్ చేశారు. ఈ కేసును ఎన్ఐఏకు బదిలీ చేస్తూ పరారీలో ఉన్న హైదర్‌పై రూ. 2 లక్ష రివార్డును సైతం ప్రకటించారు. దీంతో హైదర్‌ను పట్టుకోవడం కోసం ఢిల్లీ స్పెషల్ సెల్ ఏసీపీ వేద ప్రకాశ్ నేతృత్వంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఢిల్లీ, హర్యానా, కర్ణాటక, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో హైదర్ కోసం గాలించారు. చివరకు హైదరాబాద్‌లో ఉన్నట్లు గుర్తించిన స్పెషల్ టీమ్ ఆదివారం హైదరాబాద్‌కు చేరుకుంది. నాంపల్లిలోని ఒక లాడ్జీలో ఉన్నట్లు గుర్తించారు. కేరళకు హైదర్ వెళ్లే ప్రయత్నంలో ఉండగా పోలీసులు అతడిని పట్టుకుని.. విమానంలో ఢిల్లీకి తరలించారు.

రాష్ట్ర ప్లాస్టిక్ సర్జరీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా డా.పలుకూరి లక్ష్మి

సిటీబ్యూరో, డిసెంబరు 9(నమస్తే తెలంగాణ): స్టేట్ ప్లాస్టిక్ సర్జరీ అసోసియేషన్ ఆఫ్ ఏపీ, తెలంగాణ వైస్ ప్రెసిడెంట్‌గా ఉస్మానియా దవాఖాన ప్లాస్టిక్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ పలుకూరి లక్ష్మి ఎన్నికయ్యారు. ఏపీలోని కాకినాడలో సోమవారం నిర్వహించిన స్టేట్ ప్లాస్టిక్ సర్జరీ సదస్సులో డా. లక్ష్మి ఎన్నికను అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ, స్కిన్ బ్యాంక్ స్కిన్ వల్ల కలిగే లాభాలు, ఉస్మానియా దవాఖానలో ఏర్పాటు చేసిన స్కిన్ బ్యాంక్ స్కిన్‌తో పునర్జీవం పొందిన రోగుల ఉదంతాల గూర్చి వివరించారు. స్కిన్ బ్యాంక్ స్కిన్‌తో తీవ్రంగా కాలిన గాయాలకు గురైన బాధితులను బతికించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ఈ క్రమంలోనే 70% కాలిన గాయాలకు గురైన హమీద్ అనే రోగిని ఉస్మానియా స్కిన్ బ్యాంక్ స్కిన్ ట్రాన్స్‌ప్లాంట్ చికిత్స ద్వారా బతికించగలిగామని వివరించారు. సాధారణంగా 60 శాతం కాలిన గాయాలకు గురైతే బ్రతకడం చాలా కష్టమని, అలాంటిది 70 శాతం కాలిన గాయాలకు గురైన రోగిని స్కిన్ బ్యాంక్ స్కిన్ ట్రాన్స్‌ప్లాంట్ ద్వారా బతికించడం దేశంలోనే ఇది రికార్డు అన్నారు. అనంతరం, ఫేషియల్ రిజువినేషన్ సర్జరీస్‌పై లైవ్ కాడవరిక్ టెలికాస్ట్ చేశారు. ఇదిలా ఉండగా, ఉస్మానియా ప్లాస్టిక్ సర్జరీ విభాగానికి చెందిన పీజీ వైద్యురాలు డా. రజి

యాకు ఉమ్మడి రాష్ట్రంలోనే బెస్ట్ బర్న్ పేపర్ అవార్డు లభించింది. అదే విభాగానికి చెందిన ఉస్మానియా పీజీలు డా. సనా భాను, డా. మనీరా, డా. హాదియా, డా. చందనలు ఉస్మానియా దవాఖానలో జరిపిన బర్న్స్, ప్లాస్టిక్, రీకన్‌స్ట్రక్టివ్ అండ్ కాస్మోటిక్ ప్రొసీజర్స్‌తో పాటు తీవ్ర గాయాలకు గురైన చిన్నారుల ప్రాణాలను స్కిన్ బ్యాంక్ స్కిన్‌తో ఎలా కాపాడవచ్చో వివరిస్తూ పేపర్స్, పోస్టర్లను సమర్పించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ డా. డి.వి.కృష్ణారావు, డా. రత్న భూషణ్, డా. పీవీ సుధాకర్ పాల్గొన్నారు.

నికేశ్‌కుమార్ కస్టడీపై ముగిసిన వాదనలు

11కు తీర్పును రిజర్వు చేసిన ఏసీబీ కోర్టు

నాంపల్లి కోర్టులు, డిసెంబర్ 9 (నమస్తే తెలంగాణ) : నీటిపారుదల శాఖ ఏఈఈ నికేశ్‌కుమార్‌ను తమ కస్టడీకి అప్పగించాలని కోరుతూ ఏసీబీ దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం వాదనలు ముగిశాయి. 11కు తీర్పును రిజర్వు చేస్తూ ఏసీబీ కోర్టు జడ్జి ఉత్తర్వులు జారీ చేశారు. వారం రోజులపాటు కస్టడీలో విచారించేందుకు అనుమతివ్వాలని ఏసీబీ అధికారులు దాఖలు చేసిన పిటిషన్‌పై నిందితుడి తరపున న్యాయవాది కౌంటర్ దాఖలు చేశారు. అరెస్ట్ చేసిన తర్వాత విచారణ సమయం సరిపోలేదని, విచారణకు సహకరించలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఏసీబీ జరిపిన దాడుల్లో లభించిన కీలక పత్రాల ప్రకారం రూ.17,73,53,500 విలువ కల్గిన ఆస్తులున్నట్లు బయటపడ్డాయన్నారు. సోదాల్లో లభించిన ఆస్తులపై నిందితుడి నుంచి పూర్తి వివరాలను సేకరించాల్సి ఉందని ఏసీబీ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు వివరించారు. బినామీ పేర్లమీద తన బంధువులకు రిజిస్ట్రేషన్ చేయించినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద ఆక్రమాస్తుల కేసుగా ఏసీబీ అధికారులు పరిగణిస్తున్నారు. గతంలో దేవికా రాణి ఆక్రమాస్తుల కేసు ప్రథమంగా నిలిచిందని అధికారుల ఆధారాలు తెలుపుతున్నాయి. గత మే నెల 30న లక్ష రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడడంతో నిందితుడు సస్పెన్షన్‌కు గురయ్యాడు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

కాచిగూడ,డిసెంబర్ 9: రైలు ఢీకొని చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ రైల్వే హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణాచారి తెలిపిన వివరాల ప్రకారం.. వట్టేపల్లి ప్రాంతానికి చెందిన మోహన్ కుమారుడు సంజయ్‌మోహన్(51) కూలి పనిచేస్తుంటాడు. ఆదివారం బుద్వేల్-ఫలక్‌నామా రైల్వేస్టేషన్‌ల మధ్య వరంగడ్డ సమీపంలో పట్టాలు దాటుతుండగా గుర్తుతెలియని రైలు ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సంజయ్‌మోహన్‌ను చికిత్స నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు.

రోడ్డు పక్కన పాలాల్లోకి దూసుకెళ్లిన బస్సు.. పక్కన విద్యార్థులు

పాలాల్లోకి దూసుకెళ్లిన స్కూల్ బస్సు

తప్పిన ప్రమాదం.. భయాందోళనకు గురైన విద్యార్థులు

మేడ్చల్, డిసెంబర్ 9 : పాఠశాల బస్సుకు ప్రమాదం తప్పింది. సాయంత్రం విద్యార్థులను గమ్యస్థానానికి తీసుకెళ్తున్న బస్సు అదుపుతప్పి.. రోడ్డు పక్కన ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకున్నది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం...మేడ్చల్ పట్టణంలోని చాణక్య విజన్ స్కూల్ నుంచి బస్సు విద్యార్థులను దింపడానికి శ్రీరంగవరం దారిలో సోమవారం సాయంత్రం పాఠశాల ముగిసిన అనంతరం బయల్దేంది. డ్రైవర్ సత్యనారాయణ గిర్మాపూర్, రాయిలాపూర్‌లో విద్యార్థులను దింపాడు. మిగిలిన 25 మంది విద్యార్థులతో అక్కడి నుంచి బండమాదారం వైపు వెళ్లాడు. గ్రామానికి చేరుకోగానే బస్సు అదుపు తప్పి అకస్మాత్తుగా రోడ్డు పక్కన ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనతో విద్యార్థులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. విద్యార్థులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. అటుగా వెళ్తున్న స్థానికులు వెంటనే స్పందించి భయాందోళనకు గురైన విద్యార్థులను బయటికి తీసుకువచ్చారు. రెగ్యులర్‌గా పనిచేసే డ్రైవర్ రాకపోవడంతో అతడి స్థానంలో సత్యనారాయణ వచ్చాడు. స్టీరింగ్‌లో సమస్య ఉందని, పలుమార్లు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని డ్రైవర్ తెలిపాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని, పొలాల్లోకి దూసుకెళ్లిన బస్సును బయటికి తీశారు. డ్రైవర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి, బ్రీత్ అనలైజర్ టెస్ట్ నిర్వహించగా.. మద్యం తాగిన ఆనవాళ్లు కన్పించలేదు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

సమస్యలపై సమావేశమైన రాష్ట్ర ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

వెండర్ రిజిస్ట్రేషన్‌ను చేయించుకోవాలి

సిటీబ్యూరో, డిసెంబర్ 9 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం స